# కెసిఆర్

# మహానాయకుడు

*One and Only*



తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు,
ప్రజల మేలుకోరే అధినాయకుడు,
ఇచ్చిన మాటకు కట్టుబడే మహానాయకుడికి...
హార్థిక జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

- డా॥ టి. వేణుగోపాల్ రెడ్డి, విజయార్కె

కేసీఆర్

# మహానాయకుడు

Special Edition : **17 Feb. 2020**

© Copy Right Reserved

**Complimentary Copies to all the Fans of**
**Sri Kalwakuntla Chandrasekhar Rao Garu,**
**Honourable Chief Minister, Telangana State.**

By
**Dr. T. VENU GOPAL REDDY**
**VIJAYARKE**
Cell : 9849676194, 7989531618
Email : venu.tap@gmail.com
vijayarke06@gmail.com
www.manrobo.com

***D.T.P. & Designed at :***
**Sai Harsha**
Durga Nagar, Dilsukhnagar, Hyderabad.

***Printed at :***
**Sree Sai Tirumala Multicolour Offset Printers**
Shalivahana Nagar, Dilsukhnagar,
Hyderabad. **Cell : 9849762603**

***Publishers :***

www.youtube.com/manroboteluguindia
www.manrobo.net
Manrobo Publications

**manrobocreations@gmail.com**

# ఒక్కడు... ఒకే ఒక్కడు...

సమర్ధత... స్వచ్ఛత... పారదర్శకత...
మూడు పదాల మేలికలయిక తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి.
ప్రజలను తాను ముందు ఉండి వారిని వెన్నంటి తాను ముందుకు నడుస్తూ వారిని మున్ముందుకు నడిపించేవాడు నాయకుడు.
ప్రజల అభీష్టాలను అర్థం చేసుకుని అహోరాత్రులు వారి శ్రేయస్సుకు కృషి చేసే రుషి అధినాయకుడు ప్రజల ఆకాంక్షలకు ఒక రూపమై, వారి ప్రగతికి తపిస్తూ అహరహం శ్రమిస్తూ, ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజాస్వామ్యానికి మూలస్థంభమై, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సాక్ష సంతకమై నిలిచినవాడు, ప్రజల హృదయాల్లో నిలిచినవాడు, తెలంగాణ సాధనలో సింహమై పోరాడినవాడు, ఎప్పటి నుంచో వున్న తెలంగాణ ఉద్యమం, మధ్యలో చావుదెబ్బలు తిని మిన్నకుండిన తెలంగాణ సాధన ఆశయాన్ని తట్టి లేపి తను ముందుకు కదిలి... ఉద్యమానికి ఊపిరిపోసినవాడు.
ప్రత్యేక తెలంగాణ ఉద్యమం...
తెలుగువాళ్ళం కలిసి ఉందాం.. స్నేహ పూర్వకంగా రెండు రాష్ట్రాలుగా విడిపోయి అన్నదమ్ముల్లా ఐకమత్యంగా ఉందామని చెప్పినవాడు.
పోరాటంలో ఎదురుదెబ్బలు,
ఉద్యమంలో ఆటుపోట్లు,
సుదీర్ఘ ప్రత్యేక తెలంగాణ స్వప్నానికి సాకారమై... సాధించిన నేపథ్యం...
ఒకే ఒక్కడికి మాత్రమే సాధ్యమని చరిత్ర చెప్పిన సత్యం...
ప్రజల అభిమానంతో రెండు పర్యాయాలలలు ముఖ్యమంత్రి పీఠాన్ని

అధిష్టించినవాడు
తెలుగు భాష మీద పట్టు వున్నవాడు...
ప్రజలంగా పంచభక్ష్య పరమాన్నాలు తినాలని,
ఆకలి కేకలు
పేదరికం చావులు
నిరాశ నిస్పృహలు
అన్నింటినీ తరిమివేసి...
తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలని కంకణం
కట్టుకున్నవాడు...
ప్రజల హృదయాలను ఆకట్టుకున్న వాడు...
వాడియైన మాటలతో ప్రత్యర్థి వర్గాలకు ధీటుగా బదులు చెప్పే మొనగాడు...,
మాట ఇస్తే తప్పను... మడమ తిప్పను అని చెప్పే నిఖార్సైన తెలుగువాడు...
తెలంగాణ మాండలికంలో అచ్చతెనుగు భాషలో హృద్యంగా మాట్లాడే
తెలుగువాడు..
ఒక్కడు ఒకే ఒక్కడు...
నాయకుడు అధినాయకుడు, మహానాయకుడు.
అతడే కేసీఆర్...
ప్రజల్లో
అభిమానుల్లో
కార్యకర్తల్లో
నాయకుల్లో...
తెలంగాణ చిత్రపటంలో తనదైన ముద్ర వేసిన కలువకుంట్ల చంద్రశేఖర రావు...
జయహో... జయహో... జయహో...

# యాదాద్రి నిర్మాణం నభూతోనభవిష్యతి

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రిగా తాను పడుతున్న తపనకు యాదాద్రి బృహత్తర ఆలయ నిర్మాణమే తార్కాణం.

గర్భగుడి ఆకారం, ప్రాశస్త్యం చెక్కు చెదరకుండా చూడాలని యాదాద్రి పర్యటనలో సీఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణం పూర్తయితే, ఆలయం ఎలా ఉంటుందన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

ఆధ్యాత్మికత ఉట్టిపడే ప్రాకారాలు.

గత నాలుగేళ్ళ నుంచి 560 మంది శిల్పులు పడుతున్న కష్టం ఫలించి ఆలయంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే ఆకారాలతో కూడిన ప్రాకారాలు సిద్ధమయ్యాయి. వంద శాతం శిలలనే ఉపయోగించి దేవాలయాన్ని తీర్చిదిద్దడం యాదాద్రిలోనే సాధ్యమైంది. ఆలయ ప్రాంగణంలో పచ్చదనం పెంచేలా, ఆహ్లాదం పంచేలా ఉద్యానవనాలు పెంచాలి. దేవాలయ ప్రాశస్త్యం, లక్ష్మీ నరసింహస్వామి చరిత్ర, స్థల పురాణం ప్రస్ఫుటించే విధంగా తైల వర్ణ చిత్రాలను వేయించాలి'. అని కేసీఆర్ అధికారులకు సూచించారు. తన ఆధ్యాత్మిక భావాల పరిమళాలను నలుదిశలా పరిమళింపజేశారు.

ధ్వజస్తంభం, శివాలయం, గోపురాలు, మాఢవీధులు, ప్రాకారాలు, గర్భగుడి, క్యూలైన్లు, వంటశాల, పుష్కరిణీ, యాగశాల తదితర నిర్మాణాలన్నింటిని కేసీఆర్ సందర్శించారు. యాదాద్రి ప్రధాన ఆలయంలో జరుగుతున్న నిర్మాణాలన్నీ ఆధ్యాత్మికత, ధార్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దడానికి కేసీఆర్ ఎంతగానో కృషి చేసారు.

## శిల్పులకు అభినందనలు

రాబోయే కాలంలో యాదాద్రికి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యం కావాలని అధికారులకు సూచించారు. శిలలను ఆధ్యాత్మిక కళాఖండాలుగా మలిచిన శిల్పులను అభినందించారు.

కళాకారులను, శిల్పులను, మేధావులను అభినందించి ప్రోత్సహించడం కేసీఆర్లోని ఉత్మ సంస్కారానికి దర్పణం.

యాదాద్రిలో రింగురోడ్డు పనులు.

సకల సౌకర్యాలతో కూడిన 15 వీవీఐపీ కాటేజీలతో నిర్మిస్తున్న ప్రెసిడెన్షియల్ సూట్

రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి వారు వచ్చినా, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సూట్ నిర్మాణం.., ప్రతీ విషయాన్నీ సునిశితంగా పరిశీలించడం.

యాదాద్రిని మరో తిరుపతిగా తీర్చిదిద్దడం

ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన కలిగించడం...

కేసీఆర్లోని మహోన్నత లక్షణాలు

కేసీఆర్కు దైవభక్తి ఎక్కువ

దైవాన్ని నమ్మేవారు మానవత్వాన్ని ప్రేమిస్తారు.

మానవత్వాన్ని ప్రేమించేవారు ఉన్నత వ్యక్తిత్వాన్ని కలిగివుంటారు.

తిరుపతి శ్రీనివాసుడిని

విజయవాడ కనకదుర్గను

యాదాద్రి లక్ష్మి నరసింహస్వామిని...

ఇలా దైవభక్తిని చాటుకుంటూ, దైవచింతన ఆధ్యాత్మిక భావన, ప్రజారంజక పాలన... సమపాళ్లలో మేళవించిన స్థిత ప్రజ్ఞత.

# సమర్ధుడైన నాయకుడికి అరుదైన గౌరవం

గౌరవం అడిగితే వచ్చేది కాదు...
తనకు తానుగా వచ్చి వరించి నిలిచేది.
వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి ప్రత్యేక ఆహ్వానం
కేటీఆర్‌కు అరుదైన గౌరవం
స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్
ఫోరం సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల
విధానాలు, పారిశ్రామిక పాలసీని, స్థానికంగా
పెట్టుబడికి ఉన్న అవకాశాలను, వివిధ పరిశ్రమలకు
అందుబాటులో ఉన్న వనరులను పరిచయం
చేయడంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా
కేటీఆర్ సాధించిన ఘనవిజయం ఇది.
రాష్ట్ర స్థాయి మంత్రిగా కేటీఆర్ ఒక్కరే హాజరు
ఇవి శీర్షికలు మాత్రమే కావు.. అరుదైన గౌరవానికి ప్రతీకలు.
వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రత్యే ఆహ్వానం
మేరకు 'వరల్డ్ ఎకనామిక్ లీడర్స్' సమావేశంలో కేటీఆర్
పాల్గొన్నారు. 'సాంకేతిక అభివృద్ధి వేగాన్ని కొనసాగించడం-
సాంకేతిక ఆధారిత పరిపాలన' అనే అంశంపై ఈ సమావేశాన్ని
నిర్వహించారు. సాధారణంగా ఈ సమావేశానికి
ప్రభుత్వాధినేతలు, కేంద్ర ప్రభుత్వాల
విధానరూపకర్తలైన సీనియర్ మంత్రులను మాత్రమే
ఆహ్వానిస్తారు. ఈ సమావేశానికి హాజరైనవారిలో

రాష్ట్ర మంత్రి స్థాయిలో కేటీఆర్ ఒక్కరే ఉండటం
అరుదైన గౌరవం.
కేటీఆర్ పర్యటన భవిష్యత్తుకు ఒక విజయసూచిక
...ప్రపంచ ప్రఖ్యాత సంస్థలకు చిరునామాగా మారిన
హైదరాబాద్‌కు మరిన్ని అంతర్జాతీయ సంస్థలు
తరలివచ్చేందుకు మార్గం సుగమమైంది.
కేటీఆర్ అనర్గళంగా మాట్లాడారు.
"తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ఈజీ ఆఫ్ డూయింగ్
బిజినెస్ ర్యాంకుల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నదో
ప్రస్తావించారు. ఐదేండ్లుగా హైదరాబాద్ శీఘ్రగతిన
అభివృద్ధి చెందుతున్న తీరుని కూడా వారికి
వివరించారు. హైదరాబాద్ కాస్మోపాలిటన్
కల్చర్‌తో పాటు, జీవించేందుకు అనువైన నగరాల్లో
అత్యుత్తమంగా ఎంపిక అవుతున్న విషయాన్ని
తెలిపారు. దావోస్ పర్యటన ద్వారా పిరమల్ గ్రూప్
రూ. 500 కోట్ల పెట్టుబడితో పాటు అనేక ఇతర
కంపెనీలు తెలంగాణ పట్ల ఆసక్తి వ్యక్తం చేయడంలో
మంత్రి కేటీఆర్ సఫలీకృతులయ్యారు. ఒక మంత్రిగా
తన రాష్ట్రానికి సాధించిపెట్టిన విజయం ఇది.
రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి, స్థానికంగా
ఉపాధి అవకాశాలను పెంచడమే లక్ష్యంగా దావోస్‌కు
వెళ్ళిన మంత్రి కేటీఆర్ వివిధ దేశాల మంత్రులు,
దిగ్గజ సంస్థల వ్యవస్థాపకులు, సీఈవోలతో

# ఘనవిజయం... విజయోత్సవం...

ఇది ఒక్కడు... ఒకే ఒక్కడు...
ఏక వ్యక్తి సైన్యమై సాధించిన
ఘనవిజయం... మహావిజయమిది
ఆ ఒక్కడి వెంట కదిలిన
మహాజన ప్రభంజనం
ఇది అద్భుతం
ఇది స్ఫూర్తిదాయకం
ఇది చరితలో నిలిచిన
సువర్ణాక్షర లిఖితం
తెలంగాణ సాధన
బంగారు తెలంగాణ ఆచరణ
అభివృద్ధికి బాసట
కేసీఆర్ జేజేలు అంటూ
నినదించే తెలంగాణ గొంతుక

## విజయోత్సవం...

ఎన్నికలు అంటే ప్రజలు కనే కలలను నిజం చేసే నాయకులను ఎన్నుకునే అవకాశం.

ప్రజలు కోరుకున్న అభివృద్ధిని సుసాధ్యం చేసే నాయకులను గెలిపించే తరుణం

రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లే ప్రభుత్వాన్ని ప్రజలు నిర్ణయించే సందర్భం.

2014, జూన్ 2 మధ్యాహ్నం 12.57 కు ప్రమాణ స్వీకారం చేసారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత...

జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితిని విజయపథం వైపు నడిపించి, అత్యధిక మెజారిటీతో గెలిచి,

తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ప్రమాణ స్వీకారం చేసారు.

ఇది తొలి ఘన విజయం.

అయిదేళ్ల పదవీ కాలం వున్నా...

సుమారు నాలుగున్నర సంవత్సరాల్లోనే ఎంతో అభివృద్ధి సాధించి, “మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం”, అని చేతల్లో చూపించి, ప్రపంచానికి చాటి చెప్పిన శ్రీ కేసీఆర్ ఘనమైన అభివృద్ధి.

నాలుగున్నర సంవత్సరాల విజయవంతమైన పాలన తరువాత...

సెప్టెంబర్ 2018లో తెలంగాణా శాసనసభను రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు... కారణం... నమ్మకం...

ప్రజల మీద తన సుసంపన్నమైన నిజాయితీతో కూడిన పరిపాలన మీద నమ్మకం.

ప్రజలు తమ వైపే వున్నారు.

ప్రజలు “తను, తన ప్రభుత్వం చేసిన మంచిపనులు గుర్తించారు. తిరిగి ఆశీర్వదిస్తారు” అన్న నమ్మకం.

ఆ నమ్మకం వృధా కాలేదు.

# మా ఆకాంక్ష...

జాతీయ రాజకీయాల్లో ఒక ప్రభంజనం...

మీ ఆశయాల ఆలోచనల్లో నుంచి వెలికి వచ్చిన...

ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు జాతీయ రాజకీయాల్లో కీలక మార్పుకు దోహదం చేస్తుంది.

ఏకతాటిపై అన్ని పార్టీలను నిలిపి దేశాభివృద్ధికి...

తద్వారా రాష్ట్రాల పురోభివృద్ధికి కృషి చేసే దిశగా అడుగులు కదిపిన కేసీఆర్ ఆశయాల ఆలోచనలను రాష్ట్ర ప్రజలే కాదు వివిధ పార్టీలు స్వాగతిస్తున్నాయి.

ఇది శుభపరిణామం...

ఫెడరల్ ఫ్రంట్ స్థాపించి తద్వారా కీలకమైన జాతీయ రాజకీయాల్లో మీరు అనుకున్న లక్ష్యం సాధించాలి.

పార్లమెంట్ ఎన్నికల్లో ఫెడరల్ ఫ్రంట్ విజయం సాధించాలి

రాష్ట్రానికి పెండింగ్ ప్రాజెక్ట్స్ పరిష్కరించే దిశగా అడుగులు పడాలి.

జాతీయ రాజకీయాల్లో రాణించాలి.

మీ నేతృత్వంలో ఫెడరల్ ఫ్రంట్ విజయాన్ని సాధించాలి.

తద్వారా రాష్ట్రానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరాలి.

రాష్ట్ర అభివృద్ధికి మీ సారథ్యంలో ఫెడరల్ ఫ్రంట్ ఒక వేదిక కావాలి.

ఇది మా ఆకాంక్ష.

★★★

# శుభాకాంక్ష...

జయం జయం తెలుగు ప్రజలకు ఈ విజయం అంకితం

జయం జయం తెలంగాణ అభివృద్ధికి దిగ్విజయం

జయహో కేసీఆర్...

అని ముక్తకంఠంతో తీర్పునిచ్చిన...

ప్రజలకు జయం జయం

ఈ పుస్తకం మీ ఇంటి...

గ్రంథాలయంలో కొలువుతీరాలి

ఈ పుస్తకం...

యువత చేతిలో విజయానికి దిక్సూచిలా...

యువ రాజకీయ నాయకులకు సిలబస్‌లా...

రాజకీయాలకు ఒక పాఠంలా...

ప్రజాసేవకు అకుంఠిత దీక్షకు ఒక నమూనాగా...

చరిత్రలో చరిత్రగా

ఇతరులకు స్ఫూర్తిగా...

వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఒక గ్రంథంలా...

మీ చేతుల్లో నిలిచిపోవాలి.

జయహో కేసీఆర్ ఒక వ్యక్తిత్వ పుస్తకం

ఒక వ్యక్తి శక్తిగా వ్యవస్థగా...



# ప్రారంభం...

తెలంగాణా రాష్ట్ర సచివాలయం

పూర్తి బందోబస్తు...

తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి

తెలంగాణా రాష్ట్ర సాధనకు నేను సైతం అంటూ ముందుకు నడిచి, ప్రజలను నడిపించి, నాయకులను ప్రేరేపించి...

తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన ఒకనాటి సామాన్యుడు...

ఈనాటి రాష్ట్ర సారధి... అధినాయకుడు... అసామాన్యుడు...

**కెసీఆర్...**

సక్సెస్ సక్సెస్ పుస్తకాన్ని ఆవిష్కరించమని కోరినప్పుడు సహృదయంతో అంగీకరించి పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రిగా పూర్తిస్థాయి బిజీ... అయినా పుస్తకాన్ని ఆవిష్కరించారు. దానికి మొదటి కారణం కేసీఆర్ పుస్తక ప్రియుడు. మంచి చదువరి మాత్రమే కాదు... ఆయనలో ఒక మంచి రచయిత వున్నాడు. వాటి విశ్లేషణ ముందటి అధ్యాయాల్లో చర్చించుకుందాం.

ఇక రెండవ కారణం... పుస్తకం మన మస్తకాన్ని సవ్యదిశగా నడిపిస్తుంది. ఒక మంచి పుస్తకం దిశ నిర్దేశం చేస్తుంది.

“విద్యార్థుల కోసం మీరు రాసిన పుస్తకం... రేపటి తరానికి ఎందరికో సక్సెస్ అందించాలి. మా ప్రభుత్వ లక్ష్యమూ ఇదే...” అన్నారు.

చక్కని భావ వ్యక్తీకరణ...

చక్కటి సూచన...

చక్కని ఆలోచన...

సమాజ హితాన్ని...

అందులోనూ నేటి చిన్నారులైన విద్యార్థుల గెలుపును స్వంతం చేసే ఒక పుస్తకం రాసిన రచయితలను గౌరవించడం కేసీఆర్‌లోని ఉత్తమ విలువలతో కూడిన ఆలోచనా దృక్పధానికి గుర్తు. ఆ పుస్తకాన్ని ముఖ్యమంత్రి గారికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/KCR+Mahanayakudu**

* * *